స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మన లో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్' (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్డ్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ అవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో

తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టి నట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.



టోటల్ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్డీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్

గాంధారిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్.

గాంధారి, నవంబర్ 26: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ అన్నారు. మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. తేమ శాతం పరిశీలించిన వెంటనే ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. అనంతరం కస్తూర్బా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఆయన, వంటగదులు, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంఈవో శ్రీహరి, డీటీ రవి, విండో చైర్మన్ పెద్దబూరి సాయికుమార్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నాగిరెడ్డిపేట, నవంబర్ 26: మండలంలోని పెద్ద ఆత్మకూర్ గ్రామంలో మజీద్ గల్లీలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.4లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవిందర్‌రెడ్డి తెలిపారు. మజీద్ గల్లీలో సీసీ రోడ్డు లేక ఇబ్బందులు ఉన్నట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు దృష్టికి తీసుకువెళ్లగా ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.4 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ వసంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు వాలీబాల్స్ అందజేత

వాలీబాల్స్ అందజేస్తున్న రిటైర్డ్ టీచర్

గాంధారి, నవంబర్ 26: మండలంలోని పేట్‌సంగెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బామన్ క్రీడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వాలీబాల్ క్రీడాకారులకు జాతీయ గిరిజన సంఘం మాజీ అధికారి మాలోత్ బావుసింగ్ 10 వాలీబాల్స్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా ఫౌండేషన్ నిర్వాహకులు బావుసింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పీఈటీ లక్ష్మణ్‌రాథోడ్, బామన్ క్రీడా ఫౌండేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఏడీఏ రత్నం

నాగిరెడ్డిపేట, నవంబర్26: మండల కేంద్రంలోని గోపాల్ పేట రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా డ్రోన్‌ల వాడకంపై ఎలక్ట్రానిక్ వింగ్ నుంచి శాస్త్రవేత్తలు ఏర్పాటుచేసిన వీడియో ప్రత్యక్షప్రసారానికి ఏడీఏ రత్నం హాజరై రైతులతో కలిసి వీక్షించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ విధానం వల్లే కలిగే ప్రయోజనాలను వివరించారు. యాసింగి పంటల్లో డ్రోన్‌ల ద్వారా పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులకు ఏడీఏ రత్నం యాసంగి పంటల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేష్, ఏవో సాయికిరణ్, ఏఈవోలు పాల్గొన్నారు.

గోపాల్‌పేట రైతు వేదికలో టీవీలో వస్తున్న ప్రత్యక్షప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షిస్తున్న ఏడీఏ రత్నం

డిస్ట్రిబ్యూటర్ 11 ఫీడర్ ఛానల్ మరమ్మతులు

నాగిరెడ్డిపేట, నవంబర్ 26 : పోచారం ప్రధాన కాలువ 11 డిస్ట్రిబ్యూటర్ నుంచి చీనూర్ గ్రామ శివారులో ఉన్న సబ్ కెనాల్‌కు మంగళవారం నీటిపారుదల శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. సబ్ కెనాల్ చీనూర్, మేజర్‌వాడీ గ్రామాల శివారులోని సుమారు రెండు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. కాగా కాలువ మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలువలో చెట్లు, పొదలు పెరిగి నీరు దిగువకు చేరక సాగు నీరు అందడం లేదు. సిబ్బందితో కిలోమీటరు దూరం వరకు ఉన్న కాలువలోని చెట్లు, పొదలు, గడ్డిని తొలగిస్తున్నట్లు ఏఈ అక్షయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి తెలిపారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

రామారెడ్డి నవంబర్ 26 : సదాశివనగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కొత్త పనులు ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్ చందర్‌నాయక్ తదితరులున్నారు.

18 ఏండ్లు నిండినవారు ఓటు హక్కు కలిగి ఉండాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ అనిల్ కుమార్

రాజంపేట్, నవంబర్ 26 : 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దార్ అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని కొండాపూర్ క్లస్టర్‌లో విశ్వజ్యోతి గ్రామ సంఘం రెండో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ సంఘం కోశాధికారి సంగమణి, సీసీ బాగయ్య, వీవోఏ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కామారెడ్డి, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలో కళా బృందం షీటీంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి మహిళ సెల్‌ఫోన్‌లో టీ సేఫ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఎస్ సిబ్బంది, కళాబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నస్రుల్లాబాద్‌లో అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

నస్రుల్లాబాద్/మాచారెడ్డి/గాంధారి, నవంబర్ 26 : నస్రుల్లాబాద్‌లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మాధవరావు మంగళవారం తెలిపారు. మంచిర్యాల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాహుల్, పోశెట్టి, పీఈటీలు అశ్విన్, ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
మాచారెడ్డిలోని సెయింట్ జాన్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు అథ్లెటిక్స్ జిల్లాస్థాయిలో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. జనవరి 5న నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో సత్తాచాటాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు.
గాంధారి మండలంలోని గౌరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శృతి రాష్ట్రస్థాయి (అండర్-19)కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ సత్యం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్‌జీఎఫ్ పోటీల్లో శృతి ఉత్తమ ప్రతిభ కనబర్చగా నిర్వాహకులు ఆమెను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇజ్జాపూర్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందని తెలిపారు.

జాతీయ సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపిక

శ్రావ్య

మాచారెడ్డి, నవంబర్ 26 : మాచారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావ్య అనే విద్యార్థిని జాతీయ సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ యాకూబుద్దీన్ తెలిపారు. ఈ నెల 26 నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఆర్ఆర్ఎ గ్రౌండ్‌లో నిర్వహించే నేషనల్ టోర్నమెంట్‌కు తెలంగాణ టీంలో ప్రతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపిక కావడంపై ప్రిన్సిపల్, స్పోర్ట్స్ ఇన్‌చార్జి నర్సింహులు హర్షం వ్యక్తం చేశారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ముళ్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - బిల్‌ముఖీనగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00
మహలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
PVR ధ్వనిచిత్ర - ఎస్.టి.ఆర్.మాల్ 11.55,5.35,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
PVR సంపత్‌లేమాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
PVR ప్లేస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
INOX డి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 10.05,1.30,7.25,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
INOX పత్తనెక్సిస్ మాల్ - కవాడిగూడ 1.00,7.15
జెమిని ఎ/సి - వరంగల్ | రాజేష్ ఎ/సి - గోదావరిఖని | లక్ష్మీ ఎ/సి - మహబూబాబాద్
తిరుమల ఎ/సి - ఖమ్మం | వెంకటేశ్వర - దేవరకొండ | శ్రీనివాస ఎ/సి - వనపర్తి
ఏషియన్ ప్యారడైజ్ - కరీంనగర్ | పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి | వసుంధర ఎ/సి - భువనగిరి
GLOBAL CINEMAS RELEASE

BIGGEST BLOCKBUSTER 4వ వారం



సంధ్య 35 ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
స్పర్శ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
పెన్వేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 2.45(ఒక్క ఆట)
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.00,6.00,9.15
వెంకటరమణ ఎ/సి - అబిడ్స్ 11.00AM
శ్రీరాములు - మూసాపేట్ 2.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 2.30,6.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.15,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
PRASADS ప్రసాద్ - ఎల్.బి.నగర్ 11.25,5.00,10.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.00,4.45,7.25
PVR సంపత్‌లేమాల్ - పంజాగుట్ట 1.35,10.50 PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,4.05,11.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.10,7.40,11.10PM
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,7.30,10.55
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.40,1.00,4.35PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.05,4.35,11.00PM
PVR ప్లేస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00, 4.00 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.00,7.00 PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 4.10,10.50 PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 9.30,1.00,11.05
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.40,11.20 PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 1.10,4.10,10.45PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.55,4.25,7.35,11.00
Cinepolis మధు - శాలిబండ 11.00,10.55 PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,4.10PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40 PM
INOX డి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి 11.15,2.50,6.25,10.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 2.45 PM
INOX పత్తనెక్సిస్ మాల్ - కవాడిగూడ 11.55,7.50,10.40
INOX అశోక ఎ/సి - వైజంక్షన్ 11.25,2.50,6.25,10.10
మహేష్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,7.30,10.50
మహేష్ సినిమాస్ - వనస్థలిపురం 10.00,4.20,7.30
రాఘవ - మిర్యాలగూడ
ప్రియ 70 - కామారెడ్డి
పివిఆర్ జెఆర్ మాల్ - ఆర్మూర్
శ్రీనివాస - హుజూర్‌నగర్
విశ్వరూప - కొత్తగూడెం
దుర్గ 70 - జగిత్యాల
రుక్మిణి - సంగారెడ్డి
జెమినీగోల్డ్ - మంచిర్యాల
GLOBAL CINEMAS LLP
ప్యారడైజ్ - కరీంనగర్
సాయిదత్త 35 - మెదక్
ముల్టీప్లెక్స్ - గద్వాల్
మస్తురామ్ - కోదాడ
తిరుమల - సూర్యాపేట
శాంత